# విస్తరణా సామర్థ్యం పెంపు

# పొలం పిలుస్తోంది

ఈ కార్యక్రమము యొక్క ముఖ్యోద్దేశ్యం రైతు ముంగిట వరకు వ్యవసాయ విస్తరణ సేవలను అందించి వ్యవసాయం మరియు అనుబంధ రంగాలయందు ఉత్పత్తిని పెంచి తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించుట.

## పద్ధతులు :




- సమర్థవంతమైన విస్తరణ సేవలు అందించుట
- రైతుల ద్వారా విస్తరణను ప్రోత్సహించుట
- సాంకేతిక పరిజ్ఞానమును అభివృద్ధి చేయుట
- పంటల స్థితిగతులమీద ఎప్పటికప్పుడు సమాచారం సేకరణ
- రైతులతో పరస్పర అవగాహనను పెంపొందించుట
- శాస్త్రీయ దృక్పదాన్ని ప్రోత్సహించుట
- వ్యవసాయములో సమాచార సాంకేతికతను ఉపయోగించుట

## ఫలితాలు:

- పంటలలో ఉత్పాదకతను పెంచుట
- ఉత్పత్తిని మరియు రైతుల ఆదాయాన్ని వృద్ధిచేయుట
- బిందు సేద్యము వంటి సూక్ష్మ నీటిపారుదల పద్దతుల ద్వారా నీటిని సమర్ధవంతంగా ఉపయోగించుట.
- కోతల అనంతరం అభివృద్ధి పథకాలను అమలుచేయుచూ ఉత్పత్తి విలువను పెంచుట
- మెట్ట భూములలో సాగుబడికి కరువు సమయమందు నీటిని అందించుట
- భూసారాన్ని పెంచుట.
- కరవు రహిత చర్యలు చేపట్టి మెట్ట భూములలో సాగుబడికి నీరందించుట.

## ఈ కార్యక్రమంలో పాల్గొను శాఖలు :

1. వ్యవసాయశాఖ : జిల్లా కలెక్టరు యొక్క అద్యక్షతన వ్యవసాయ శాఖ సంయుక్తసంచాలకులు ఈ కార్యక్రమమునకు నిర్వహణాధికారిగా ఉండును.
2. ఉద్యానవనశాఖ
3. పట్టుపరిశ్రమ శాఖ (సంబంధిత ప్రాంతాలో)
4. పశు సంవర్ధక శాఖ

5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సంస్థ
6. మత్స్య శాఖ
7. చక్కెర పరిశ్రమ శాఖ (సంబంధిత ప్రాంతాలలో)
8. ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
9. ఉద్యానవన విశ్వవిద్యాలయం
10. శ్రీ వెంకటేశ్వర పశుగణాభివృద్ధి విశ్వవిద్యాలయం

## ప్రస్తావించవలసిన అంశములు :

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఈ క్రింది అంశములను పరిగణనలోకి తీసుకొని ప్రత్యేకంగా ప్రస్తావించవలెను.

★ భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందజేసి, ఫలితాల ఆధారంగా పోషకముల నిర్వహణను చేపట్టుట.

★ సూక్ష్మపోషక లోపాలను సవరించుట.

★ సేంద్రియ వ్యవసాయమును, ప్రకృతి వ్యవసాయము మరియు పెట్టుబడి రహిత ప్రకృతి వ్యవసాయమును ప్రోత్సహించుట.

★ సమర్థ నీరు మరియు భూమి పరిరక్షణ చర్యలు చేపట్టుట.

★ పంటలను ఆశించు చీడపీడలను మరియు తెగుళ్ళను గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టటం.

★ కరవురహిత చర్యలు చేపట్టి సాగుకు ఉపక్రమించడం.

★ కౌలు రైతులు బ్యాంకు ద్వారా పంట ఋణములు పొందుటకు అవసరమైన పంట సాగు పత్రములను వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయుట గురించి

## కార్యాచరణ ప్రణాళిక :

★ వ్యవసాయశాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమమును వారమునకు రెండు రోజులు అనగా మంగళ, బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో, శాస్త్రవేత్తలతో మరియు ప్రజాప్రతినిధుల సమ్మతితో నిర్వహించబడును.

★ ఈ కార్యక్రమము మంగళ, బుధ వారములలో రోజుకు రెండు గ్రామములలో నిర్వహించబడును.

★ గ్రామ సందర్శన సమయములు మరియు వివరములను సంబంధిత ప్రజాప్రతినిధులకు ముందుగా తెలుపవలెను.

★ ప్రజాప్రతినిధులు అనగా గౌరవనీయులైన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, మార్కెట్ యార్డు చైర్మన్లు మరియు బ్యాంకర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానింపబడవలెను.

★ పత్రికలలో మరియు ప్రసార మాధ్యమాలలో విస్తృతమైన ప్రచారమును నిర్వహించుట.

★ ఈ కార్యక్రమమును నిర్వహించుటకు అవసరమైన బడ్జెట్‌ను మండల వ్యవసాయ అధికారులకు అందించబడును.

## పొలం పిలుస్తోంది కార్యక్రమములో గ్రామముల సందర్శన ఈవిధంగా ఉన్నాయి.

| సమయము | కార్యక్రమము |
|---|---|
| గ్రామము 1 | |
| ఉ.గం. 8.30 - 10.00 | క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన, సందర్శనం |
| ఉ.గం.10.00 - 12.00 | గ్రామసభ, తర్వాత రైతుల - శాస్త్రజ్ఞుల చర్చా కార్యక్రమం |
| గ్రామము 2 | |
| మ.గం. 2.00-4.00 | గ్రామసభ, తర్వాత రైతుల, శాస్త్రజ్ఞుల చర్చా కార్యక్రమం |
| మ.గం.4.00-5.30 | క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన, సందర్శన |

2017-18 సంవత్సరములో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఖరీఫ్ మరియు రబీ పంట కాలాలలో నాలుగు నెలలు చొప్పున నిర్వహించబడును. ఈ సం॥898.03 లక్షల బడ్జెట్ ప్రయాణ నిమిత్తం గోడపత్రికలు, మరియు పాంప్లెట్ల తయారీ మరియు సదుపాయముల కొరకు కేటాయించబడినది.

## రైతులు, రైతు మహిళలు మరియు రైతుమిత్ర గ్రూపులకు శిక్షణా కార్యక్రమము :

వ్యవసాయ రంగంలో ఏర్పడుచున్న మార్పులకు అనుగుణంగా రైతులకు విజ్ఞానాన్ని మరియు నైపుణ్యాన్ని పెంపొందించవలసిన ఆవశ్యకత ఉన్నది. ఈ శిక్షణా కార్యక్రమాల ముఖ్యోద్దేశ్యము వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక, ఆదునిక పరిజ్ఞానమును పెంపొందించి వారి నైపుణ్యాన్ని అభివృద్ధిపరచి వారి ఆదాయాన్ని పెంచుట.

## ఉద్దేశ్యములు :

నూతన సాంకేతిక పరిజ్ఞానము వారికి అర్థవంతమైన రీతిలో తెలియజేయుట.

నూతన యాజమాన్య పద్ధతులను అమలుపరచుటలో ప్రోత్సహించుట.

రైతులకు నూతన పద్దతుల ద్వారా సాగు చేయడంలో ప్రోత్సాహాన్ని అందించుట.

రైతులలో సామర్థ్యం పెంచి స్వయం నిర్ణయాధికారాన్ని పెంచుట.

## కార్యాచరణ ప్రణాళిక :

రైతులకు, రైతు మహిళలకు మరియుఉ రైతు మిత్ర గ్రూపులకు నూతన సాంకేతిక పరిజ్ఞానమును పెంచుటకు శిక్షణా కార్యక్రమములు నిర్వహించబడును.

జిల్లాలో శిక్షణా కార్యక్రమంలోని అంశములు "గ్రామ కార్యాచరణ ప్రణాళికలు" ఆధారంగా రూపొందించబడును. శిక్షణా ప్రణాళిక ప్రకారం 30% రైతు మహిళలకు, 10% రైతుమిత్ర గ్రూపులకు నిర్వహించబడును.

2016-17 సం॥లో శిక్షణా కార్యక్రమముల నిమిత్తం 65,000 మంది రైతులకు శిక్షణను అందించుటకు రూ. 78.00 లక్షలు కేటాయించబడినది. ప్రతి శిక్షణా కార్యక్రమానికి రూ.6,000/-లు కేటాయించబడినవి.

జిల్లాలోని వ్యవసాయ ఉపసంచాలకులు (రైతు శిక్షణా కేంద్రాలు) గ్రామముల వారీగా ప్రణాళికలను రూపొందించి కార్యక్రమాలను మండల వ్యవసాయ అధికారుల సమన్వయంతో నిర్వహించబడును. శిక్షణ కార్యక్రమాలు ఉపన్యాస దోరణిలో కాకుండ ప్రయోగములతో కూడిన విజ్ఞానముపై కేంద్రీకరించును.

## ప్రతీ శిక్షణా కార్యక్రమమునకు 50 మంది చొప్పున రైతులకు అగు ఖర్చు వివరములు :

| | | |
|---|---|---|
| 1. | రైతులు/ రైతు మహిళలు/ రైతుమిత్ర గ్రూపుల సభ్యులు | 50 |
| 2. | శిక్షణ కాలము | 1 రోజు |
| 3. | అల్పాహారము, ఒక రైతుకు ఒక రోజుకు రూ.60/- చొప్పున 50 మంది రైతులకు | 3,000/- |
| 4. | కరపత్రికలకు ఒక రైతుకు రూ.20/- చొప్పున 50 మంది రైతులకు | 1,000/- |
| 5. | రైతులకు మరియు శిక్షణ ఇచ్చు వారికి క్షేత్రసందర్శన కొరకు ప్రయాణపు ఖర్చు | 1000/- |
| 6. | నైపుణ్య ప్రదర్శలు | 500/- |
| 7. | ఇతర ఖర్చులు | 500/- |
| | **మొత్తము** | **6000/-** |

❖ ❖ ❖

## 2017-18 సం॥ ఖరీఫ్ మరియు రబీ కాలాలకై పొలం పిలుస్తోంది కార్యక్రమానికి కేటాయించబడిన బడ్జెట్

(రూ. లలో)

| క్ర. సం | జిల్లా | మండలాల సంఖ్య | ప్రయాణ ఖర్చులు @ 1000/- రోజుకి మండలానికి, నెలకు/8 రోజులు,4 నెలలకు ఖరీఫ్-4నెలలు రబీ (130/134HPV) | బ్యానర్ తయారీకి ప్రతి మండలానికి రూ. 1500, ఖరీఫ్ & రబీ కొరకు 500/503 OE | ఆత్యవసరఖర్చు @ 850/- రోజుకి మండలానికి, నెలకు/8 రోజులకు -ఖరీఫ్ - 4 నెలలకు రబీ -4 నెలలకు 500/503OE | | | | రైతులకు పంచవలసిన గోడ పత్రికలు మరియు కరపత్రికల ముద్రించుట కొరకు @ 5 లక్షలు (ఖరీఫ్ -3 లక్షలు, రబీ -2 లక్షలు ప్రతి జిల్లాకు (260ASPE ) మండలానికి అందజేయు సమాచార, ప్రింటింగ్ @ 5,000/- (రూ. 3,000/-లు ఖరీఫ్, రూ. 2,000/- రబీ) | | | | కేటాయించిన మొత్తము | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | GENERAL | GENERAL | GENERAL | SCP | TSP | మొత్తం | GENERAL | SCP | TSP | మొత్తం | GENERAL | SCP | TSP | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 38 | 2432000 | 57000 | 1710200 | 133000 | 224000 | 2067200 | 559200 | 73000 | 57800 | 690000 | 4758400 | 206000 | 281800 | 5246200 |
| 2 | విజయనగరం | 34 | 2176000 | 51000 | 1334600 | 149000 | 366000 | 1849600 | 494300 | 81000 | 94700 | 670000 | 4055900 | 230000 | 460700 | 4746600 |
| 3 | విశాఖపట్నం | 43 | 2752000 | 64500 | 1704200 | 109000 | 526000 | 2339200 | 520300 | 59200 | 135500 | 715000 | 5041000 | 168200 | 661500 | 5870700 |
| 4 | తూ. గోదావరి | 62 | 3968000 | 93000 | 2909800 | 258000 | 205000 | 3372800 | 615600 | 141600 | 52800 | 810000 | 7586400 | 399600 | 257800 | 8243800 |
| 5 | ప. గోదావరి | 48 | 3072000 | 72000 | 2197200 | 292000 | 122000 | 2611200 | 549300 | 159200 | 31500 | 740000 | 5890500 | 451200 | 153500 | 6495200 |
| 6 | కృష్ణా | 50 | 3200000 | 75000 | 2340000 | 273000 | 107000 | 2720000 | 573600 | 148900 | 27500 | 750000 | 6188600 | 421900 | 134500 | 6745000 |
| 7 | గుంటూరు | 57 | 3648000 | 85500 | 2639800 | 277000 | 184000 | 3100800 | 586300 | 151200 | 47500 | 785000 | 6959600 | 428200 | 231500 | 7619300 |
| 8 | ప్రకాశం | 56 | 3584000 | 84000 | 2556400 | 328000 | 162000 | 3046400 | 559200 | 179000 | 41800 | 780000 | 6783600 | 507000 | 203800 | 7494400 |
| 9 | నెల్లూరు | 46 | 2944000 | 69000 | 1833400 | 317000 | 352000 | 2502400 | 465800 | 173500 | 90700 | 730000 | 5312200 | 490500 | 442700 | 6245400 |
| 10 | కర్నూలు | 53 | 3392000 | 79500 | 2529200 | 258000 | 96000 | 2883200 | 599700 | 140600 | 24700 | 765000 | 6600400 | 398600 | 120700 | 7119700 |
| 11 | అనంతపురం | 63 | 4032000 | 94500 | 3150200 | 202000 | 75000 | 3427200 | 685500 | 110300 | 19200 | 815000 | 7962200 | 312300 | 94200 | 8368700 |
| 12 | కడప | 51 | 3264000 | 76500 | 2409400 | 228000 | 137000 | 2774400 | 594800 | 124700 | 35500 | 755000 | 6344700 | 352700 | 172500 | 6869900 |
| 13 | చిత్తూరు | 66 | 4224000 | 99000 | 3209400 | 242000 | 139000 | 3590400 | 661400 | 132800 | 35800 | 830000 | 8193800 | 374800 | 174800 | 8743400 |
| | మొత్తం | 667 | 42688000 | 1000500 | 30523800 | 3066000 | 2695000 | 36284800 | 7465000 | 1675000 | 695000 | 9835000 | 81677300 | 4741000 | 3390000 | 89808300 |

## 2017-18 సం॥నికి గాను రైతులకు, మహిళా రైతులకు మరియు రైతుమిత్ర సంఘాలు శిక్షణ నిమిత్తం సాధారణ రాష్ట్ర ప్రణాళిక క్రింద కేటాయించబడిన బడ్జెట్

| క్ర. సం | జిల్లా | కేటాయింపులు | | | | |
|---|---|---|---|---|---|---|
| | | GENERAL | SCP | TSP | మొత్తం | |
| | | | | | ఆర్థికం (రూ. లలో ) | శిక్షణల సంఖ్య |
| 1 | శ్రీకాకుళం | 492000 | 60000 | 48000 | 600000 | 100 |
| 2 | విజయనగరం | 462000 | 66000 | 72000 | 600000 | 100 |
| 3 | విశాఖపట్నం | 444000 | 48000 | 108000 | 600000 | 100 |
| 4 | తూ. గోదావరి | 444000 | 114000 | 42000 | 600000 | 100 |
| 5 | ప. గోదావరి | 450000 | 126000 | 24000 | 600000 | 100 |
| 6 | కృష్ణా | 456000 | 120000 | 24000 | 600000 | 100 |
| 7 | గుంటూరు | 444000 | 120000 | 36000 | 600000 | 100 |
| 8 | ప్రకాశం | 426000 | 144000 | 30000 | 600000 | 100 |
| 9 | నెల్లూరు | 390000 | 138000 | 72000 | 600000 | 100 |
| 10 | కర్నూలు | 468000 | 114000 | 18000 | 600000 | 100 |
| 11 | అనంతపురం | 492000 | 90000 | 18000 | 600000 | 100 |
| 12 | కడప | 480000 | 96000 | 24000 | 600000 | 100 |
| 13 | చిత్తూరు | 480000 | 90000 | 30000 | 600000 | 100 |
| | **మొత్తం** | **5928000** | **1326000** | **546000** | **7800000** | **1300** |

# బహుళార్థ సాధక విస్తరణాధికారులు (MPEOs)

వ్యవసాయశాఖ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 4354 మంది ఎంపిఇఓలను రాష్ట్రవ్యాప్తంగా నియమించడం జరిగింది. దీనిలో ప్రతీ వెయ్యి హెక్టారులకు ఒక బహుళార్థ సాధక విస్తరణాధికారి (MPEO) నియమించడం జరిగింది. ప్రస్తుతం వారి సేవలను రైతాంగానికి అందజేస్తున్నారు.

**MPEOలు క్రింది లక్ష్యములు సాధించుటకై ఏర్పాటు చేయబడినారు.**

1. రైతులందరికి ఫలవంతమైన విస్తరణ అందించుట
2. అననుకూల వాతావరణ పరిస్థితులలో ఆయా కాలములందు రైతులకు వెంటనే తగిన అవసరాలను తీర్చుట
3. ఉత్పాదకతను తగిన స్థాయిలో అభివృద్ధి చేయుటకు చేయవలసిన పద్ధతులపై రైతులను సన్నద్ధం చేయుటకు

## బహుళార్థ సాధక విస్తరణాధికారుల విధులు, బాధ్యతలు :



- ✶ జిల్లా, కార్యనిర్వహణాధికారులు నిశ్చయించిన కేంద్ర ప్రాంతాలలో MPEO లు నివసించవలెను.
- ✶ వారు పంటలకు సంబంధించిన వేర్వేరు సమస్యలపై రైతులకు ప్రేరణను అందించవలెను.
- ✶ వేర్వేరు వ్యవసాయ శాఖ ప్రణాళికలకు నూతన సాంకేతిక పరిశోధనలకు సంబంధించిన సమాచారమును రైతులకు అందించుటకై విస్తరణాధికారులకు తోడ్పడవలెను.
- ✶ తన ఆధీనంలో గల వెయ్యి హెక్టారుల విస్తీర్ణములో రైతుల సమాచారమును సాగుబడి పద్ధతులు, వనరుల అందుబాటు మొదలగు విషయముల రికార్డును పొందుపరచవలెను.
- ✶ క్షేత్ర సందర్శనములో మండల వ్యవసాయాధికారు (MAO)లను మరియు ఇతర పరిశీలనాధికారులకు తోడ్పడవలెను.
- ✶ SVP, NFSM, పొలంబడి,NMOOP, ATMA మొదలగు వేర్వేరు వ్యవసాయశాఖాపథకాల అమలులో MAOలకు తోడ్పడవలెను.
- ✶ FTC/KVK/MAO లు నిర్వహించు శిక్షణా కార్యక్రమాలకు రైతులను ఒకచోటికి చేర్చవలెను.
- ✶ గ్రామ సభలు, రైతు సదస్సులు, కిసాన్ మేళాలు నిర్వహింపబడు సమయంలో రైతులను ఒకచోటికి చేర్చవలెను.
- ✶ ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల వ్యాప్తి మొదలగు వాటికి సంబంధించిన సర్వేల నిర్వహణలో చురుకుగా పాల్గొనవలెను.
- ✶ రైతులకు అవసరమైన కరపత్రములు మొ॥లైన వాటిని ఆయా సమయాలందు అందించుటకు సిద్ధపరుచుటయేగాక, ఆ సమాచారాన్ని గ్రామ నల్లబల్లలపై ఉంచవలయును.

- ★ ఋణం పొందని వారు/ కౌలు రైతులను గుర్తించి వారికి పంట ఇన్సూరెన్సు, పంట ఋణము మొ॥లగు వసతుల్లో ప్రభుత్వం ఇచ్చు సహాయాన్ని గూర్చి MPEOలు తెలుపవలెను.
- ★ MAOలు మట్టి నమూనాలను సేకరించుటలో సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయుటలో వారికి తోడ్పడవలెను.
- ★ వేర్వేరు రకాల విత్తనాలు, క్షేత్ర సాధనాలు ఇతర పెట్టుబడులు ఏవేవి అందుబాటులో ఉన్నాయో రైతులకు తెల్పుటయే కాక వాటిని ఎలా ఉపయోగించాలో కూడా వారికి తగిన శిక్షణ ఇవ్వవలెను.
- ★ MPEOలు, వ్యవసాయ సంబంధిత ఇతర శాఖల యొక్క ప్రణాళికను గూర్చిన విజ్ఞానమును ఎప్పటికప్పుడు వృద్ధి చేసుకొనుచూ వాటికి తగిన సమాచారాన్ని రైతులకు అందించవలెను.
- ★ పర్యవేక్షణాధికారులు, ప్రభుత్వాధికారులు తమకప్పగించిన విధులను చక్కగా నెరవేర్చవలెను.

ఈ MPEO లు/అధికారులు క్షేత్రస్థాయి విస్తరణ కార్యకలాపాలలో పాల్గొని, వారికి నిర్దేశించిన లక్ష్యాలను అనుసరించి వ్యవసాయశాఖ పథకాలను, చంద్రన్న రైతు క్షేత్రాలు, పొలంబడి మరియు డెమోలను అమలుపరుస్తారు.

బహుళార్థ సాధక విస్తరణాధికారులను నెలవారి పనితీరును సూచికల అధారంగా అంచనా వేయడం జరుగుతుంది. శ్రేణికృత పద్ధతిలో "ఏ" గ్రేడ్ (80 పైన మార్కులు), "బి" గ్రేడ్ (60–80 మార్కులు), " సి" గ్రేడ్ (50–60 మార్కులు) మరియు "డి" గ్రేడ్‌కు (50 మార్కులకన్న తక్కువ) పనితీరును అంచనా వేయటం జరుగుతుంది. ఇందులో సి మరియు డి గ్రేడ్ పొందిన బహుళార్థ సాధక విస్తరణాధికారులకు ఒక అవకాశం ఇస్తూ నాలుగు లేదా మూడు నెలలు వారి యొక్క పనితీరును చూసి అప్పటికి పనితీరు సరిగా లేనిచో వారిని తొలగించడం జరుగుతుంది.

ఈ బహుళార్థ సాధక విస్తరణాధికారులు ఆత్మ వారి నియంత్రణలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్నారు. ప్రభుత్వము వారి జి.ఓ.ఆర్.టి.నం.6 తేది 9.01.2017 ప్రకారము బహుళార్థ సాధక విస్తరణ అధికారులకు 12,000/–రూపాయల గౌరవవేతనాన్ని జనవరి–2017 నుండి చెల్లించడం జరుగుతుంది. మరియు బహుళార్థ సాధక విస్తరణాధికారుల సామర్థ్యం పెంపొందించడానికి పనితీరు సూచికల ఆధారముగా ప్రోత్సహాకాలను కూడ ప్రతి నెల 1,000/–రూపాయల నుండి 3,000/– రూపాయల వరకూ జనవరి–2017 నుండి ఇవ్వబడుచున్నవి.

❖ ❖ ❖

## 2017-18 సం॥నికి గాను ఎంపిఇఓల కొరకు అవసరమైన బడ్జెట్ వివరములు

(రూ.లు లక్షలలో)

| క్ర. సం | జిల్లా | మంజూరైన పోస్టులు | | | | 300 ఓసియస్ క్రింద ఎంపిఇఓల పారితోషకం | | | | 200 ఓఎఇ క్రింద శిక్షణలు | 2017-18 బడ్జెట్ మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Gen | SCP | TSP | మొత్తం | Gen | SCP | TSP | మొత్తం | | |
| 1 | శ్రీకాకుళం | 160 | 35 | 15 | 210 | 151.71 | 41.25 | 14.40 | 207.35 | 35.28 | 242.63 |
| 2 | విజయనగరం | 145 | 32 | 13 | 190 | 137.48 | 37.71 | 12.48 | 187.67 | 31.92 | 219.59 |
| 3 | విశాఖపట్నం | 149 | 32 | 14 | 195 | 141.28 | 37.71 | 13.44 | 192.43 | 32.76 | 225.19 |
| 4 | తూర్పు గోదావరి | 218 | 47 | 20 | 285 | 206.70 | 55.39 | 19.20 | 281.29 | 47.88 | 329.17 |
| 5 | పశ్చిమ గోదావరి | 222 | 48 | 20 | 290 | 210.49 | 56.57 | 19.20 | 286.26 | 48.72 | 334.98 |
| 6 | కృష్ణా | 241 | 52 | 22 | 315 | 228.51 | 61.28 | 21.12 | 310.91 | 52.92 | 363.83 |
| 7 | గుంటూరు | 298 | 65 | 27 | 390 | 282.55 | 76.60 | 25.92 | 385.07 | 65.52 | 450.59 |
| 8 | ప్రకాశం | 317 | 69 | 29 | 415 | 300.57 | 81.31 | 27.84 | 409.72 | 69.72 | 479.44 |
| 9 | నెల్లూరు | 187 | 41 | 17 | 245 | 177.31 | 48.32 | 16.32 | 241.94 | 41.16 | 283.10 |
| 10 | కర్నూలు | 481 | 105 | 44 | 630 | 456.07 | 123.74 | 42.24 | 622.05 | 105.84 | 727.89 |
| 11 | అనంతపురం | 535 | 116 | 49 | 700 | 507.27 | 136.70 | 47.04 | 691.01 | 117.60 | 808.61 |
| 12 | వై.యస్.ఆర్ కడప | 187 | 41 | 17 | 245 | 177.31 | 48.32 | 16.32 | 241.94 | 41.16 | 283.10 |
| 13 | చిత్తూరు | 186 | 41 | 17 | 244 | 176.36 | 48.32 | 16.32 | 241.00 | 40.99 | 281.99 |
| 14 | (ఎపి) సమెటి | - | - | - | - | - | - | - | - | 39.810 | 39.81 |
| 15 | యస్‌సిటిసి, అనంతపురం | - | - | - | - | - | - | - | - | 10.72 | 10.72 |
| | మొత్తం | 3326 | 724 | 304 | 4354 | 3153.60 | 853.20 | 291.84 | 4298.64 | 782.00 | 5080.64 |